**Name of publication: Andhra Jyothi**

**Date: October 16, 2019**

# సెహగల్ సేవలు అమోఘం

**చిత్రావతి నదిపై చెక్‌డ్యాం నిర్మాణంతో రైతుల్లో ఆనందం**

**అదేతరహాలో కుషావతి, చిత్రావతి నదులు కలిసే చోట మరో చెక్ డ్యాం**





సుబ్బరావుపేట వద్ద చిత్రావతి నదిపై నిర్మాణంలో చెక్‌డ్యాం, రెండు నదులను అనుసంధానిస్తూ చెక్‌డ్యాం

**చిలమత్తూరు, అక్టోబరు 15:** ప్రభుత్వాలు చేయని పని సెహగల్ స్వచ్ఛంద సంస్థ చేసి చూపిస్తోంది. ఎన్నో ఏళ్లుగా మండల ప్రజలు కంటున్న కలలను సెహగల్ సంస్థ నిజం చేస్తోంది. మండలంలో ప్రధానమైన నది చిత్రావతి. ఈ నదీ ప్రవాహం మండలంలో సుమారు 15 కిలో మీటర్లు సాగుతుంది. కానీ ఈ నది ద్వారా ఏ ఒక్క చెరువుకు నీరు వచ్చే పరిస్థితులు లేవు. ఈ తరుణంలో వర్షాకాలంలో నదిలో వచ్చే నీటిని కొంతవరకు నిల్వ చేసుకొంటే కొంతవరకు నదీ పరివాహక గ్రామాలైన కొడికొండ, మరసనపల్లి, మొరసలవాండ్లపల్లి, మధురేపల్లి, కందూరుపర్తి, కోడూరు, సుబ్బరావుపేట, ముద్దపల్లి, తిమ్మాడపల్లి, శెట్టిపల్లి తదితర గ్రామాలకు తాగునీటి సమస్య తీరేది. అయితే ఆ దిశగా ప్రభుత్వాలు ఎన్నడూ ఆలోచన చేయలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒకసారి రెండు నదులు కలిసే చోట భారీ ఆనకట్ట నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. కానీ చిత్రావతి నదిపై కర్నాటకలోని బాగేపల్లి సమీపంలో పరగోడు ఆనకట్ట నిర్మాణం జరగడం. అదేవిధంగా కుషావతి నదిపై గుడిబండ దగ్గర మరో ఆనకట్ట నిర్మాణం చేయడంతో మన పాలకులు అప్పట్లో ఆ ప్రదిపాదనను విరమించుకున్నారు. దీంతో రెండేళ్లకో..మూడేళ్లకో నదులు ప్రవహించినా ఈ ప్రాంతంలో చుక్కనీరు నిలిచేది కాదు. దాంతో నదులు ప్రవహించేటప్పుడు మాత్రమే ప్రజల్లో ఆనందం కనపడేది. ఆ తరువాత ప్రవాహం తగ్గగానే నిరాశతో నిండిపోయేవారు. నదులు ఉన్నా తాగేందుకు చుక్కనీరు దొరక్కపోగా, పరివాహక భూములు బీళ్లుగానే ఉండిపోతూ వస్తున్నాయి. ఈ తరుణంలో సెహగల్ ఫౌండేషన్ సంస్థ వారు భూగర్భజలాల అభివృద్ధికై ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా మండలంలో చిత్రావతినదిపై మూడు చోట్ల చెక్‌డ్యాంలు నిర్మించి నీటిని నిల్వచేసే పనులకు శ్రీకారం చుడుతున్నారు. ప్రధానంగా రూ. 40 లక్షలతో సుబ్బరావుపేటవద్ద పెద్ద ఎత్తున చెక్‌డ్యాం పనులు చేస్తున్నారు. ఆ చెక్‌డ్యాంతో నదిలో సుమారు కిలోమీటరు వరకు బ్యాక్ వాటర్ ఉండిపోతుంది. తద్వారా ఆ ప్రాంతంలో బోరుబావుల్లో భూగర్భజలాలు అభివృద్ధి చెందుతాయి. తాగునీటి సమస్య పూర్తిగా తీరిపోతుంది. అదేవిధంగా ఇదే చెక్‌డ్యాంకి కింద భాగంగలో చిత్రావతి, కుషావతి నదులు రెండూ కలిసే చోట మరో చెక్‌డ్యాం నిర్మాణం చేస్తున్నారు. దీనివలన రెండు నదుల నుంచి వచ్చే నీళ్లు పెద్ద ఎత్తున నిల్వ ఉండిపోతుంది. తద్వారా కోడూరు, ముద్దపల్లి, తిమ్మాడిపల్లి, శెట్టిపల్లి గ్రామాలకు సంబంధించి బోరుబావులు పూర్తిగా భూగర్భజలాలతో నిండుగా ఉంటాయి. అదేవిధంగా మధురేపల్లి వద్ద మరో చెక్‌డ్యాం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ చెక్‌డ్యాంతో మధురేపల్లి, మొరసలవాండ్లపల్లి, కందూరుపర్తి గ్రామాలకు తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమవుతుంది. ఇప్పటికే సుబ్బరావుపేట వద్ద నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చెక్‌డ్యాం పనులు పూర్తి అయ్యే అవకాశం ఉంది. దాంతో ఈ ప్రాంత ప్రజల ఆశలు నెరవేరినట్లే.

ఆంధ్రజ్యోతి ABN Wed, 16 October 2019
https://epaper.andhrajyothy.com/c/44706603

## Construction of check dam on Chitravathi River at Chilamathur

Chitravathi is the main river in the mandal, however due to non-availability of any rainwater harvesting structures around the river's catchment villages of Kodikonda, Marasanapalli, Morasalavandal palli, Madure palli, Kanduruparthi, Kodur, Subbaraopeta, Muddapalli, Thimmadapalli, Shettipalli, the flow dries up during summers creating water shortage. Sehgal Foundation is constructing three check dams at three places of Chitravathi River to improve the groundwater. Because of the check dams, the water collected will recharge the groundwater and water levels in bore wells will increase. Check dam construction where the two rivers of Chitravathi and Kushavati are merging will conserve in a big way and yield water in the wells of Kodur, Muddapalli, Thimmadipalli, Shettipalli villages.